## భవిత

# రాశి ఫలాలు చూసే విధానం

1. నక్షత్రము తెలిస్తే నక్షత్రము యొక్క పాదమును బట్టి అది ఏ రాశికి చెందునో ఆ రాశి చదువుకొనవలెను. **ఉదా:** 'అశ్లేష' అంటే కర్కాటక రాశి చూసుకొనవలెను.

2. నక్షత్రము తెలియనిచో తన పేరులోని మొదటి అక్షరములను బట్టి అది ఏ రాశిలోకి వస్తుందో ఆ రాశిఫలాన్ని చూసుకొనవలెను. **ఉదా:** ఆమని, ఆంజనేయులు 'కృత్తిక' 1వ పాదము మేషరాశి

**గమనిక:** నక్షత్రము, పదములు, రాశులు మొదలైనవి ఏర్పడే విధానము గురించి పాఠకులకు వివిధ రకాలైన సందేహములు ఏర్పడి మాకు అసంఖ్యాకముగా ఫోన్‌లు చేయుట వలన వారి సందేహ నివృత్తి కొరకై ఈ అంశాన్ని వివరంగా తెలియజేస్తున్నాము. అందరూ వాని నామ నక్షత్రాన్ని ఈ విధంగా (నక్షత్రము తెలియకపోతే చూసుకొనవలెను.) దీనిని పాఠకుల సౌలభ్యం ఇస్తున్నందున జాగ్రత్త పరచుకొనవలసినదని ప్రార్థన.

**నక్షత్రాలు:** సువిశాలమైన ఆకాశంలో కేవలం 16 డిగ్రీల విస్తారమున్న ప్రదేశంలో మాత్రమే మనం పరిశీలించడానికి అనువైన ప్రదేశం. దానిలోనే గ్రహ సంచారాలు జరుగుతుంటాయి. ప్రతీరోజూ చంద్రుడు తిరిగే మార్గాన్ని బాగా పరిశీలించి ఒక నెలలో 27 నక్షత్రాల చుట్టూ చంద్రసంచారం ఉన్నట్టు గమనించారు.

చంద్రుడు ఏ నక్షత్రముతో ఆరోజు ఉంటాడో ఆ రోజు ఆ నక్షత్రముని అంటాం.

**ఈ 27 నక్షత్రాలు ఇవి:**

1. అశ్వని (2) భరణి (3) కృత్తిక (4) రోహిణి (5) మృగశిర (6) ఆరుద్ర (7) పునర్వసు (8) పుష్యమి (9) అశ్లేష (10) మఖ (11) పుబ్బ (12) ఉత్తర (13) హస్త (14) ఇత్త (15) స్వాతి (16) విశాఖ (17) అనూరాధ (18) జ్యేష్ట (19) మూల (20) పూర్వాషాఢ (21) ఉత్తరాషాఢ (22) శ్రావణి (23) ధనిష్ఠ (24) శతభిషం (25) పూర్వాభాద్ర (26) ఉత్తరాభాద్ర (28) రేవతి.

పై 27 నక్షత్రాలలో ఒక్కో నక్షత్రము 4 పాదాలు కలిగి ఉంటుంది. మొత్తం 274=108 నక్షత్రము పాదాలుంటాయి. ఒక్కో నక్షత్రము ప్రమాణం 13 డిగ్రీల 20 నిమిషాలు కాగా ఒక్కో నక్షత్రము పాద ప్రమాణం 3 డిగ్రీల 20 నిమిషాలు. ఒక రాశికి 30 డిగ్రీల ప్రమాణం కావడం వల్ల ఈ నక్షత్రాలలో 9 పాదాలు ఒకరాశిగా రూపొందుతాయి.

అశ్వని 4, భరణి 4, కృత్తిక 1 మేషరాశి
కృత్తి 2, 3, 4, రోహిణి 4, మృగశిర 1, 2 వృషభరాశి

| నక్షత్రము | నక్షత్ర పాదములు | | | | రాశి |
|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4 | |
| అశ్వని | చూ | చే | చో | లా | |
| భరణి | లీ | లూ | లే | లో | మేషం |
| కృత్తిక | ఆ | | | | |
| కృత్తిక | | ఈ | ఊ | ఏ | |
| రోహిణి | ఓ | వా | వీ | వూ | వృషభం |
| మృగశిర | వే | వో | | | |
| మృగశిర | | | కా | కీ | |
| ఆరుద్ర | కూ | ఘం | ఙ | ఛ | మిథునం |
| పునర్వసు | కే | కో | హా | | |
| పునర్వసు | | | | హీ | |
| పుష్యమి | హూ | హే | హో | డా | కర్కాటకం |
| అశ్లేష | డీ | డూ | డే | డో | |
| మఖ | మా | మీ | మూ | మే | |
| పుబ్బ | మో | టా | టీ | టూ | సింహం |
| ఉత్తర | టే | | | | |
| ఉత్తర | | టో | పా | పీ | |
| హస్త | పూ | షం | ణా | ఢా | కన్య |
| చిత్త | పే | పో | | | |
| చిత్త | | | రా | రీ | |
| స్వాతి | రూ | రే | రో | తా | తుల |
| విశాఖ | తీ | తూ | తే | | |
| విశాఖ | | | | తో | |
| అనూరాధ | నా | నీ | నూ | నే | వృశ్చికం |
| జ్యేష్ఠ | నో | యా | యీ | యూ | |
| మూల | యే | యో | బా | బీ | |
| పూర్వాషాఢ | బూ | ధా | భా | ఢా | ధనుస్సు |
| ఉత్తరాషాఢ | బే | | | | |
| ఉత్తరాషాఢ | | బో | జా | జీ | |
| అభిజిత్ | ఖీ | ఖూ | ఖే | ఖో | మకరం |
| శ్రవణం | జూ | జే | జో | ఖా | |
| ధనిష్ఠ | గా | గీ | | | |
| ధనిష్ఠ | | | గూ | గే | |
| శతభిషం | గో | సా | సీ | సూ | కుంభం |
| పూర్వాభాద్ర | సే | సో | దా | | |
| పూర్వాభాద్ర | | | | దీ | |
| ఉత్తరాభాద్ర | దు | శ | ఝా | థా | మీనం |
| రేవతి | దే | దో | చా | చీ | |

మృగరాశి 3, 4, ఆరుద్ర 4, పునర్వసు 1, 2, 3 మిథునరాశి
పునర్వసు 4, పుష్యమి 4, ఉత్తర 1 సింహరాశి
ఉత్తర 2,3,4, హస్త 4, చిత్త 1,2 కన్యారాశి
చిత్త 3,4, స్వాతి 4, విశాఖ 1,2,3 తులారాశి
విశాఖ 4, అనూరాధ 4, జ్యేష్ఠ 4 వృశ్చికరాశి
మూల 4, పూర్వాషాఢ 4, ఉత్తరాషాడ 1 ధనుస్సురాశి
ధనిష్ఠ 3,4, శతభిషం 4, పూర్వాభాద్ర 1,2,3 కుంభరాశి
పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర 4, రేవతి 4 మీనరాశి
రాశులలో నక్షత్రము అమరిక ఈ విధంగా ఉంటుంది.

**ప్రత్యేక నామ నక్షత్రము:** కృష్ణ, హృష్ణ మృగశిర 3పా, ద్రోణ, స్వాతి 1పా, ద్రౌపది స్వాతి 3పా, బ్రహ్మ, ప్రభాకర ఇత్త 3,4 పా, శ్రీధర చిత్త 4 పా, క్షేత్రపాల హస్త 2పా, జ్ఞాన ఆరుద్ర 3పా, భీమ మూల 3పా, భైరవ పూషా 3పా, ప్రహ్లాద, ప్రాణ ఉత్తర 3 పా, మెట్టన్న మూల 1 పా, యజ్ఞన్న, మల్లన్న జ్యేష్ఠ 2పా, షరా: జన్మనక్షత్రము లభించనప్పుడు నామనక్షత్రము చూడవలెను.

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.ఇడి, ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (సంస్కృతం) ఎం.ఏ (ఆస్ట్రాలజీ - గోల్డ్‌మెడలిస్ట్), పి.జి. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.వై.టి (యోగా), పి.జి. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బి.ఎల్.
జ్యోతిష్య వాస్తు పండితురాలు
శివం రోడ్, హైదరాబాద్. ఫోన్- 8143383814
www.padmajaastro.com

